జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## రైతులతో ముఖాముఖి : ఐటిడిఏ పిఓ రాహుల్







గుత్తి కోయ ఆవాసాలలో పర్యటించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# మన్యంలో... మన కలెక్టర్...

**లక్ష్మీదేవి పల్లి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి :**

లక్ష్మీదేవి పల్లి మండలం పునుకోడు చెలక గ్రామపంచాయతీ పరిధిలోని చింతల మేది, మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయిల జీవన స్థితిగతులను, వారికి అందుతున్న మౌలిక వసతుల గురించి తెలుసుకునుటకు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్‌తో కలసి గుత్తి కోయ ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు. అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిల తో ముచ్చటించి వారి యొక్క జీవన విధానం, స్థితిగతులను, ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని, ఎవరు చెట్లను నరకరాదని సూచించారు. గుత్తి కోయిల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య,

మిగతా 2 లో...





# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల్లో 2022 మంది ఉపాధ్యాయ ఓటర్లు వినియోగించుకుంది 1859**

**పోలింగ్ 91.94 శాతం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి :**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసాయి. నిర్ణిత సమయం సాయంత్రం 4:00 గంటల వరకు జిల్లాలో ఉన్న 2022 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నవారు 1859 పోలింగ్ శాతం భద్రాద్రి జిల్లాలో 91.94 శాతం నమోదైంది. టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో బూత్ నెంబర్ 22 పోలింగ్ సరళిని

మిగతా 2 లో...

# మహిళలు చట్టాలపై.. అవగాహన కలిగి ఉండాలి..

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు నేరం**

**జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి :**

మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై

మిగతా 2 లో...

# మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

**సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం**

**మాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే**

**సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు**

**సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి**




2 లో...

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత నిర్ధేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు సంబంధిత సిబ్బంది బ్యాలెట్ బాక్సులు తీసుకువెళ్లాలని ఆదేశించారు. సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి రోహిత్ రాజు సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు అందజేశారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## మహిళా సమాఖ్య సమావేశం



**పాల్వంచ, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ):**

గురువారం నాడు న పాల్వంచ మండలం లో జరిగిన కార్యక్రమంలో ,ఆహారం, ఆరోగ్యం,పోషణ కార్యక్రమం పై వీవో అధ్యక్షులు, కమిటీ మెంబెర్, శిక్షణ కిన్నెర మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో ఇచ్చుట జరిగినది, ఈ కార్యక్రమం లో డీపీఎంన్ఫ నాగజ్యోతి,ఏపీఎం సుభాష్,డీపీఎం బుల్ రమాకాంత, ఏపీఎం రాంబాబు, సీసీ లు, మాస్ ఓబీ , మాస, తదితరులు పాల్గొన్నారు.



## మన్యంలో మన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)

రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విలువైన జీవితాన్ని అందించడానికి గాను , త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున చింతల మెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు .





## రైతులతో ముఖాముఖి : ఐటిడిఏ పిఓ రాహుల్

**ఆళ్ళపల్లి, ఫిబ్రవరి27, ప్రజాజ్యోతి :**

మండలంలోలని రాయిపాడు గ్రామంలో ఎఫ్ పిఓ డైరెక్టర్లు, రైతులతో ముఖాముఖి చర్చలో భాగంగా గురువారం భద్రాచలం ఐటిడిఏ పి.ఓ రాహుల్ రైతులు చెస్తున్న వ్యవసాయ పనులలో భాగంగా గట్టు పై జామాయిల్ మొక్కలు నాటడం, కారం మిల్లును పరిశిలన, ప్రకృతి వరి వ్యవసాయం, కొమ్మ తేనె, వరిలో ఎదజల్లే పద్ధతి రైతులు వేసిన పంటను, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు, రైతులు, పి ఓ. కలసి పరిశీలించారు. అనంతరం ఐటీడీఓ పీవో మాట్లాడుతూ ఆదివాసుల అభివృద్ధి లక్ష్యంగా వారి సమస్యలకు స్పందించి అదనంగా కారం మిల్లు, ఇప్పనూనె ఆడించేందుకు పట్టణాలకు వెళ్లకుండా ఆయిల్ మిల్లు మంజూరు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం కిన్నెరసాని వాగు పై జరుగుతున్న చెక్ డాం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఏ పి ఓ.ఉదయ భాస్కర్, ఎఫ్ పి ఓ చైర్మన్ పెండకట్ల పాపారారు, వైస్ చైర్మన్ ఊకే యర్రయ్య, డైరెక్టర్. ఊకే నాగేశ్వరావు, ఊకే శ్రీను, గుమ్మడి బుచ్చయ్య, ఊకే వెంకటమ్మ, పెండకట్ల విజయలక్ష్మి ,రైతులు ఊకే విశ్వనాథం, పెండకట్ల యర్రయ్య, తాటి సత్యం వాగబోయిన సమ్మయ్య, పెండకట్ల రమణ, రాంబాబు, సుధీర్, రాజెందర్, ఈసం రమేష్, వెంకటేశ్వర్లు వాగబోయిన రాంబుబు, పెండకట్ల సరస్వతి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు .



## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

(మొదటి పేజీ తరువాయి...)

అవగాహన సదస్సును సర్వీసెస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళా ఉద్యోగులపై తోటి సాహుద్యోగులు లైంగిక వేధింపులకు గురి చేస్తే మహిళా చట్టాలను ఉపయోగించి ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి వారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన మహిళలకు అవగాహన కల్పించారు.

దీనిలో భాగంగా కలెక్టర్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ జీవన జ్యోతి, ప్రధానమంత్రి యోజన ఇతర పథకాలన్నీ వినియోగించుకోవాలని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సమస్త కార్యదర్శి భానుమతి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నేరమని అన్నారు. లైగింక వేధింపుల నివారణకు విశాఖ మార్గదర్శకాలను భారత సుప్రీం కోర్టు జారీ చేసిందని ఆమె గుర్తు చేశారు. స్త్రీల రక్షణ కోసం చట్టం అనే బలమైన సాధనం ఉందని, ఎంతటి బలవంతుడైన చట్టం ముందు సమానమే అన్నారు. మహిళా సాధికారతకు వ్యక్తులు, వ్యవస్థలు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, మహిళా శిశు, వయోవృద్ధుల శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎస్బిఐ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజబాబు, జిల్లా భారత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:**

బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడినందున వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా , విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు ( ఈ అండ్ ఎం ), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్ ) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్ ) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. నవ భారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.



## ప్రశాంతమైన వాతావరణం లో ఎమ్మెల్సీ ఎన్నికలు

### –నూటికి నూరు శాతం పోలింగ్



**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి27.ప్రజాజ్యోతి**

గురువారం జరిగిన ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ కు ఆళ్ళపల్లి మండలంలో 100% పోలింగ్ జరిగినవి. ఈ మండలంలో ఓటు వేసేందుకు స్థానికులుగా ఉన్నటువంటి 15 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా అందరికీ ఓటు హక్కు వచ్చింది. ఓటు హక్కు వచ్చినటువంటి అందరు హాజరవ్వడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహించారని స్థానిక ఎస్సై రతీష్ తెలిపారు. ఈ ఓటింగ్ కొరకు ఉపాధ్యాయ సంఘాలు ఓటింగ్ లో పాల్గొనే ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు అందించారు. ఈకార్యక్రమంలో కొమరం రాంబాబు. కొమరం పాపారావు. కొమరం బుచ్చయ్య. తాటి సూరయ్య. మద్దెల సూర్యకాంతం. గలిగా రాజశ్వరి ఓటు హక్కు వినియోగించుకున్నారు

## మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతదేహానికి నివాళులర్పించి న ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పూనెం రామచంద్రయ్య సతీమణి పూనెం పుల్లమ్మ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకుని ఆమె పార్థీవ దేహానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్. కోరం ఉమా, సురేందర్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ యధళ్ళపల్లి అనసూర్య, తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు దుగ్గారపు వీరభద్రం నివాళులు అర్పించారు. గుగ్గల అశోక్, వట్టం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:**




టేకులపల్లి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని అధికారులు పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఇల్లందు డిఎస్పి చంద్రబాను , టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎమ్మార్వో నాగ భవాని, బోడు ఎస్ఐ పి .శ్రీకాంత్ వాళ్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఉపాధ్యాయులు తమ ఓటు వినియోగించుకున్నారు. మండల పోలింగ్ స్టేషన్ పరధిలో 134ఓట్లు ఉండగా 117ఓట్లు పోలయ్యాయి. 87% పోలింగ్ నమోదయింది. పురుషులు 77, మహిళలు 40 తమ ఓటును వినియోగించుకున్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాతం పలికి ఆరాధాన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న టూరిజం కార్పోరేషన్ చైర్మన్



**భద్రాచలం, ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీ తాయారు, అభయాంజనేయస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు సరేళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేష్, సరెళ్ల వెంకటేష్, రాగం సుధాకర్, బత్తుల కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**భద్రాచలం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి ):**



రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. భద్రాచలం మోటారు వెహికల్ యూనిట్ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ వాహనదారులు అన్ని వాహన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్, ఫోర్వీలర్స్ సీటుబెల్టు ధరించి వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అలా నడిపితే ప్రమాదాలు చోటుచేసుకుంటాయని తద్వారా కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ప్రతిష్ఠ చేయించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):**

కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభ జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి భద్రాచలంపట్టణం లో పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న రాయల సుభాష్ చంద్ర బోస్ 9వ వర్ధంతి రాష్ట్ర సభ మార్చి 9న ఖమ్మంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో పార్టీ, రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇందులో పలువురు మేధావులు పార్టీ నాయకులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించనున్నారు అని అన్నారు. ఇందులో జిల్లా డివిజన్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అయన విజ్ఞప్తి చేశారు. సభ ప్రచార నిమిత్తం ప్రసరించిన పోస్టర్ను భద్రాచలంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నాయకుల ఆవిష్కరించారు. కామ్రేడ్ రవన్న విద్యార్థి దశ నుండి 1969లో డిగ్రీ చదువుని వదిలేసి విప్లవ ఉద్యమంలో పని చేశారని, క్రమశిక్షణ గల ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా పనిచేస్తూ 2016 మార్చి 9న మరణించారని, ఆయన భారతదేశంలో మారుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక మార్పులకు తగిన విధంగా పంథా ఉండాలని భావించిన నాయకుడు రవన్న పిడివాది కాదు మార్క్సిజం సుజనాస్కమైనదని నమ్మినవాడు ani అన్నారు. అలాంటి నాయకుడు నేడు లేకుండా విప్లవ ఉద్యమానికి తీరని లోటు ఇట్టి లోటును అధికమిద్దాం తను చూపిన నేటి మాస్ లైన్ పందాలు పురోగమిద్దాం ఇంతట ప్రాధాన్యత గల సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కె .కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్ అన్న, భీమరాజు దేవా, ఉదయ, చుక్కయ ,ముఖేష్ సుజాత ,సరళ ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

### –మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణం లోని ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరిచిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వెంటనే దానిపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ప్రభుత్వని డిమాండ్ చేశారు. స్థానిక అయ్యప్ప కాలనీ నందు మాల మహానాడు అధ్యక్షులు దేగల శివ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల అవుతున్న భద్రాచల నియోజక వర్గం లో ఉన్న ఎస్సీలకు పూర్తి స్వాతంత్రం రాలేదని, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు భద్రాచల నియోజకవర్గంలో జీవిస్తున్న ఎస్సీల పట్ల వివక్షత కనిపిస్తుందని అన్నారు. భద్రాచల పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో అధికారుల పనితీరు అనుమానాలు కలిగిస్తున్నాయని, పదేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి కాకపోవడం ఎస్సీల సామాజిక అంశానికి భంగం కలిగేలా ఉందని అన్నారు. భద్రాచలంలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనితీరుపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నత ప్రభుత్వ అధికారులు స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని డిమాండ్ చేశారు. పక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాంతి రాజు, సామేలు ,వంశీ, శివ, రామకృష్ణనాని, చీకటి దశమ్ బాబు, శీను మురికి శీను , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షణ సువార్త మహాసభలు



**టేకులపల్లి, ఫిబ్రవరి 27,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండల పరిధిలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్ ఉన్న ఏ.సి.ఏ చర్చి ఆవరణంలో పాస్టర్ బి సుదర్శనం ఆధ్వర్యంలో మంగళ, బుధవారం, గురువారంలలో ఘనంగా రక్షణ సువార్త మహసభలు నిర్వహించారు. ఈసభలకు ముఖ్య ప్రసంగికులుగ. పాస్టర్ జి.జాన్ జోసెఫ్, పాస్టర్ విజయబాబు లు పాల్గొని మాట్లాడుతూ, యేసు క్రీస్తు ప్రభు వారు సర్వ మానవ రక్షణార్థమై ఈ లోకానికి వచ్చారని ఆయన ద్వారా పరలోక రాజ్యం చేరుతారని. క్రైస్తవ్యం అంటే మతం కాదు మార్గమని. ఏసుక్రీస్తు ప్రభువు వారు క్రైస్తవులకే దేవుడు కాదని ప్రపంచంలో ఉన్న అందరికి ఆయన దేవుడని. వారు తెలియజేశారు. క్రీస్తును స్వీకరించిన వారు వారి దుర్వేశనాలు మాని మంచి మార్గంలో నడుస్తారని వారు తెలియజేశారు. ఈ ప్రార్థన కూడికలలో టేకులపల్లి మండలంలో అనేక గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని. ఈ సభలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల సేవకుల అధ్యక్షులు బల్లెం జాన్ రాజ్,కొట్టే జాన్ మణి, బల్లెం ప్రభాకర్, ఉండేటి ఇర్మియ, చారి, గుంటి విజయ్ కుమార్, బల్లెం దాస్ పీటర్, పాస్టర్ సంపత్ , కర్లపూడి అనిల్, డి.రాజేష్ , G. మల్లయ్య, పాస్టర్ స్టీఫెన్, కాలే వంశీ, సుందర్, పౌలు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న - న్యాయమూర్తి జి. భానుమతి





**పాల్వంచ, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ):**

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, న్యాయమూర్తి జి. భానుమతి అన్నారు. గురువారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జి. భానుమతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మేలని, అలాంటిది ప్రతియేటా శివరాత్రి అనంతరం వనమా కాలనీలోని శివాలయంలో వందలాది మందికి అన్నదానం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, వనమా కాలనీ శివాలయం కమిటీ బాధ్యులు ఏ.వి.రాఘవ, జె.రమణ, పావురాల ప్రసాద్, ఎం.సంతోష్, ఓంకారం వంశివర్ధన్ రాజు, జద్దు అప్పలనాయుడు, రౌతు చిమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను వేగవంతం చేయాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి :**

అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట వద్ద చేపడుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కెనాల్ పనుల పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెనాల్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా నీటిని పంపుల ద్వారా తరలింపు చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అర్జున్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి హాస్పిటల్ లో డైరెక్ట్ హైద్రాబాద్ రెఫరల్

### –ఫలించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి



**ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:**

సింగరేణి వైద్యశాలలో చికిత్స పందుతున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన విద్యం నిమిత్తం డైరెక్ట్ హైద్రాబాద్ రెఫరల్ చేయడం జరుగుతుందని, ఈ విషయంపై ఐఎన్టియుసి సెక్రెటరీ బి. జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలించిందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ అత్యవసరంగా హాస్పిటల్ చేరిన ఉద్యోగి, కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కు రెఫరల్ చేయాలంటే ఉద్యోగి పనిచేసే వద్ద నుండి రెఫరల్ ఫోటోలతో కూడిన అప్లికేషన్ పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావడంలో ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్ లో రోగి ఆరోగ్యం విషమంగా మారి ప్రాణాలను సైతం కొల్పోతున్నందున ఈ పరిస్థితి మారాలని జనక్ ప్రసాద్ సంస్థ సి అండ్ యండి, డైరెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. పేపర్లతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశానికి కృషిచేసిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి సి అండ్ యండిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపు ఖాయం

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి దీమా వ్యక్తం చేశారు.




**టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగువెల్లి నర్సిరెడ్డి గెలుపు ఖాయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. గురువారం టేకులపల్లిలో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఆరు సంవత్సరాలలో ఉపాధ్యాయుల, సిఆర్టిల, అధ్యాపకుల, లెక్చరర్ల సంక్షేమం కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేశారు. కనుక ఓటర్లందరూ నమ్మకంతో ఓటు వేశారని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం అధ్యాపక, ఉపాధ్యాయుల సంక్షేమ కోసం కృషిచేస్తారని అని తెలిపారు. ఉద్యమ సంఘాలైన టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ నర్సిరెడ్డి గెలుపు కోసం నిస్వార్థంగా కృషిచేశారని వారు తెలిపారు. వారందరి నమ్మకాలను నిలబెడతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మాన్సింగ్, డి.హరి కుమార్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రామరాజు, రేపాకుల శ్రీనివాస్, ఎండి.మౌలానా, టి.బిక్షమయ్య, వి.కాంతారావు, గుమ్మడి కృష్ణవేణి, మంజీలాల్, బి.వీరన్న, కడుదుల వీరన్న ఈసం నరసింహారావు పాల్గొన్నారు.